GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 325 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం : జులై-18-2024 | పేజీలు : 3

## ఇలాంటి ఘటనలురిపీట్ కావొద్దు

- సీఎం రేవంత్ రెడ్డి



**టీ మీడియా,జులై 17,హైదరాబాద్:**
మేడ్చల్ జిల్లా జవహర్ నగర్‌లో కుక్కల దాడిలో మంగళవారం రాత్రి బాలుడు మృతి చెందిన ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. వీధి కుక్కల దాడిలో బాలుడు మృతి చెందడం తనను కలిచివేసిందన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. సిటీలో ఇలాంటి ఘటనలు మళ్ళీ రిపీట్ కాకుండా వీ?ధి కుక్కల బెడదను అరి క ట్టడానికి అన్ని చర్యలు తీసుకోవాలని అధికారు లను అప్రమత్తం చేశారు సీఎం రేవంత్ రెడ్డి.వీధి కుక్కల బెడద ఉన్న ప్రాంతాల్లో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించడానికి కాల్ సెంటర్ లేదా టోల్ ఫ్రీ నెంబర్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చిన్నారులపై వీధి కుక్కల దాడులను అరికట్టడానికి పశు వైద్యులు, బ్లూ క్రాస్ వంటి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. వీధి కుక్కల దాడి ఘటన లను నివారించడానికి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బస్తీలు, కాలనీలు, సంబంధిత వార్డు కమిటీల సహకారం తీసుకోవాలని జీహెచ్ఎంసీ, మున్సిపల్ అధికారులను సీఎం ఆదేశించారు.

# ఆగస్టులోపే 3 దశల్లో రుణమాఫీ పూర్తి








## నేడు రూ.7 వేల కోట్లు రైతుల ఖాతాల్లోకి

## హరీశ్ రావు అన్నమాట నిలబెట్టుకోవాలి

- సీఎం రేవంత్ రెడ్డి

**టీ మీడియా,జులై 17,హైదరాబాద్ :**
ప్రతీ రైతును రుణ విముక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ప్రజాభవన్?లో నిర్వహించిన కాంగ్రెస్? నేతల సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి, వ్యవసాయ విధానంలో తెలంగాణ మోడల్?ను దేశం అనుసరించేదిలా ఉండాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు ఆగస్టులోపే మూడు దశల్లో రుణమాఫీ పూర్తి చేస్తామని సీఎం రేవంత్? రెడ్డి వెల్లడించారు. గురువారం(రేపు) సాయంత్రం 4 గంటలకు రూ.7 వేల కోట్ల రుణమాఫీ రైతుల ఖాతాల్లోకి వెళుతుందన్నారు. ప్రతి రైతుకు రుణ విముక్తి చేయాలన్నదే కాంగ్రెస్? ప్రభుత్వం లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. హైదరాబాద్?లోని ప్రజాభవన్?లో కాంగ్రెస్? నేతల సమావేశంలో సీఎం రేవంత్? రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర కాంగ్రెస్? నేతలు పాల్గొన్నారు. గడిచిన ఏడు నెలల పాలనపై సమీక్షించారు.నేడులక్ష రూపాయల వరకు రైతు రుణాలకు నిధులు విడుదల చేస్తాం. ఈ నెలాఖరులోపు రూ.1.5 లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ జరుగుతుంది. ఆగస్టులో రూ.2 లక్షల వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ.లి రైతు రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. చిత్తశుద్ధితో ఒకే విడతలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తున్నాం అని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. రుణమాఫీ పేరుతో కేసీఆర్? లాగా మాటలు చెప్పి రైతులను మభ్యపెట్టడం లేదని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. రైతురుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని చెప్పారు. అందుకే ఏకమొత్తంలో రూ.2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తున్నామని తెలిపారు. రైతు ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికే రూ.2 లక్షల రైతు రుణమాఫీ అని మనం చేస్తున్న మంచి పనిని ప్రజలకు వివరించాలని కాంగ్రెస్? శ్రేణులకు వివరించారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో కార్యక్రమాలు నిర్వహించాలని కాంగ్రెస్? శ్రేణులకు సీఎం రేవంత్? రెడ్డి ఆదేశించారు. రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నామని సగర్వంగా చెప్పండని, దీనిపై జాతీయస్థాయిలో చర్చ జరగాలని అన్నారు.దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇంత మొత్తంలో మాఫీ చేయలేదు :లి దేశంలో ఏ రాష్ట్రం కూడా ఒకే విడతలో రూ.31 వేల కోట్లతో రుణమాఫీ చేయలేదని పేర్కొన్నారు. రాహుల్? గాంధీ ఇచ్చిన గ్యారంటీని అమలు చేశామని పార్లమెంటులో ఎంపీలు ప్రస్తావించాలని చెప్పారు. రేపు గ్రామాల్లో, మండల కేంద్రాల్లో కూడలి నుంచి రైతు వేదికల వరకు బైక్? ర్యాలీలు నిర్వహించాలన్నారు. ఎమ్మెల్యేలు నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎక్కడికక్కడ ఒక పండగ వాతావరణంలో సంబురాలు జరగాలని అన్నారు. ఏడు నెలల్లో కాంగ్రెస్? ప్రభుత్వం సంక్షేమానికి రూ.30 వేల కోట్లు ఖర్చు చేసిందని సీఎం రేవంత్? రెడ్డి వెల్లడించారు.

### రుణమాఫీ అమలుకు ఎన్నో నిద్రలేని రాత్రులు

మరోవైపు రుణమాఫీ పథకాన్ని అమలు చేసేందుకు ఎన్నో నిద్రలేని రాత్రులను గడిపామని కాంగ్రెస్? నేతల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఆగస్టు దాటకుండానే రూ.2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్?లోని ప్రజాభవన్?లో కాంగ్రెస్? నేతల సమావేశంలో సీఎం రేవంత్? రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర కాంగ్రెస్? నేతలు పాల్గొన్నారు.

### రాజీనామా చేస్తానన్నావు హరీష్ రావు నువ్వు కూడా మాట నిలబెట్టుకోవాలి

హరీశ్ రావు అన్నమాట నిలబెట్టుకోవాలి చెప్పిన సమయం కంటే ముందే రుణమాఫీ చేస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని హరీశ్ రావు అన్నారని, అన్నమాట నిలబెట్టుకోవాలని, సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.చిత్తశుద్ధి ఉంటే ఏదైనా సాధ్యమేనని నిరూపించా మన్నారు రేవంత్ రెడ్డి. రేపటి రాజకీయ భవిష్యత్తు రుణమాఫీతో ముడిపడి ఉందన్నారు రేవంత్ రెడ్డి. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని చెప్పాం. చెప్పిన దాని కంటే ముందే రుణ మాఫీ చేస్తున్నాం. రుణమా ఫీ చేస్తే రాజీనామా చేస్తానని హరీష్ రావు అన్నారు. రుణమాఫీ చేస్తామని చెప్తే ఇది అసాధ్యం అని చాలా మంది అన్నారు. చిత్తశుద్ధి ఉంటే అన్నీ సాధ్యమేనని నిరూపించాం.60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చారు. రాహుల్ గాంధీ చెబితే చట్టమే. సోనియా గాంధీ కుటుంబం గౌరవం కాపాడాలి. దేశానికి ఆదర్శ పాలన మనం ఎందుకు చేయకూడదు. వ్యవసాయం దండగ కాదు పండుగ. రైతులకు రుణమాఫీ చేయడం నా జీవితంలో మర్చిపోలేనిది. రేపటి రాజకీయ భవిష్యత్తు రుణమాఫీతో ముడిపడి ఉంది.రేపు సాయంత్రం రైతుల ఖాతాలో డబ్బు పడు తుంది. ఆగస్టు 15 లోపల మరో లక్ష వేస్తాం. విజయ్ మాల్యా, నీరవ్, మోదీ లాంటి వాళ్ళు వేల కోట్ల అప్పులు ఉన్నా చావరు. రైతులు ఆత్మహత్య చేసుకోవద్దని చెప్పడానికే 2 లక్షల రుణమాఫీ.రుణమాఫీపై గ్రామ, మండ ల, నియోజకవర్గ స్థాయిలో ప్రచారం చేయాలి. ఓట్లు అడగడానికి గ్రామాలకు వెళ్ళాం. ఇపుడు రుణమాఫీ చేశామని గ్రామాల్లో చెప్పం డి. వైఎస్ రాజశేఖరరెడ్డి ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇళ్ల గురించి ఇప్పటికీ చెప్పుకుంటున్నాం.రైతుబంధు గురించి 20 సంవత్సరాలు చెప్పుకోవాలి" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.



## నాలుగు నెలల్లో నైనీ బ్లాక్ నుంచి బొగ్గు ఉత్పత్తి

- ఏర్పాట్లకు ఉప ముఖ్యమంత్రి భట్టి అదేశం
- మెరుగైన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ
- అధికారులతో భట్టి సమీక్ష

**టీ మీడియా,జులై 17, హైదరాబాద్ :**
సింగరేణి సంస్థకు ఒడిశా రాష్ట్రంలో కేటాయించిన నైనీ బొగ్గు బ్లాక్ కు సంబంధించి ఇంకా మిగిలిన పనులు వేగంగా పూర్తి చేసి నాలుగు నెలల్లో గని నుండి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించేలాప్రణాళికాబద్ధంగా పనిచేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సచివాలయంలో నైనీ బొగ్గు బ్లాకు పై ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్, ఇతర అధికారులతో ఆయన సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ బొగ్గు బ్లాక్ కు సంబంధించి ఇటీవలనే ఆయన ఒడిశా రాష్ట్రంలో పర్యటించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝితో చర్చించారు. అలాగే నిర్వాసిత గ్రామ ప్రజలతో, స్థానిక ఎమ్మెల్యే అగస్తి బెహరాతో కలిసి సహకారాన్ని కోరారు. ఈ నేపథ్యంలో నైనీ బొగ్గు బ్లాక్ నుంచి త్వరితగతిన ఉత్పత్తి ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి

మిగతా 3లో..

## రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయం

- అసాధ్యాన్ని సుసాధ్యం చేశాం
- మాట ఇచ్చాం, నిలబెట్టుకున్నాం
- ఇది రైతు రాజ్యం...ప్రజాపాలన
- రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**టీ మీడియా,జులై 17,హైదరాబాద్ :**
రైతు దేశానికి వెన్నెముక.. ఆ రైతుకు వెన్నుదన్నుగా నిలవాలనే ధృఢ సంకల్పంతో అన్నదాతలకు ఆర్థిక సహకారం అందజేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం రైతులకు రుణ విముక్తి కల్పించి, చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. లక్ష రూపాయల రుణమాఫీ ఒకసారి మాఫీ చేయడం సాధ్యం కాదు, అసలు జరగదు అని ఆనాటి సీఎం కేసీఆర్ స్వయంగా అసెంబ్లీలో ప్రకటిస్తే, ఈనాటి మన సీఎం రేవంత్ రెడ్డి ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తూ విప్లవాత్మక నిర్ణయం తీసుకుని అసాధ్యాన్ని సుసాధ్యం చేశారని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.గత ప్రభుత్వ నిర్వాహకం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం అయ్యింది. ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీకి ఆర్థిక పరిస్థితి ఏమాత్రం సహకరించపోయినా కూడా రాష్ట్ర



రైతాంగానికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాం. ఆగస్టు 15వ తేదీలోగా రైతు రుణాలను మాఫీ చేస్తామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. కానీ, అంతకంటే నెలరోజుల ముందుగానే హామీని నిలబెట్టుకుని రైతన్నల విషయంలో తమ నిబద్ధతను చాటుకున్నామన్నారు.18వ తేదీ లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తున్నామని ఆరోజు, సాయంత్రం వరకు రైతు రుణ ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నామని, ఈరోజు రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించవలసిన రోజు అని అన్నారు. 16 సంవత్సరాల క్రితం కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి సంబంధించి 72వేల కోట్ల రూపాయల వ్యవసాయ రుణాలు, వడ్డీలను మాఫీ చేసిందని గుర్తు చేశారుతెలంగాణలో వ్యవసాయం మరింత లాభసాటిగా మారాలి.. అంతిమంగా రైతు సోదరులు ఆర్థికంగా బలపడడానికి రైతాంగానికి ఎల్లవేళలా ఈ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం దండగా కాదు పండుగ అనే విధంగా పరిస్థితిని మారుస్తున్నామని, రైతన్న కష్టాలు కడతేర్చాలని నడుం బిగించామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 60శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నది. వ్యవసాయ రంగం బాగుంటేనే రాష్ట్ర ప్రజలు, రాష్ట్ర బాగుంటుంది, వ్యవసాయ రంగం అభివృద్ధికి మించిన ప్రాధాన్యత ఈ ప్రభుత్వానికి మరొకటి లేదన్నారు. భవిష్యత్తులో వ్యవసాయాన్ని ఉజ్వలంగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ సంకల్పమన్నారు. రాబోయే కాలంలో ప్రభుత్వం రైతులకు మరింత అండగా నిలుస్తుందన్నారు. రైతును రాజు చేయాలన్నది ప్రభుత్వ అంతిమ లక్ష్యమన్నారు. ఈ లక్ష్యం చేరుకోవడానికి పంట రుణ మాఫీ పథకం ద్వారా రైతన్నలకు మంచి ప్రారంభం లభించిందన్నారు.

## రాజధానిలో భూముల ధరలకు రెక్కలు

- పనులు ప్రారంభం కాకముందే భారీగా పెరుగుదల
- గత ఏడాది కన్నా రెట్టింపయిన వైనం

**టి మీడియా, జూలై 17, గుంటూరు జిల్లా ప్రతినిధి :**
రాజధాని అమరావతి గ్రామాల్లో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజధాని గ్రామాల్లో కొన్ని అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. 70 నుంచి 80 శాతం పూర్తయిన భవనాలను పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తోంది. దీంతో, రాజధాని గ్రామాల్లో భూముల క్రయవిక్రయాలు ఊపందుకున్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వం మారుతుందని, అమరావతికి పూర్వ వైభవం వస్తుందని ముందే ఊహించిన కొంతమంది రియల్టర్లు ఆరు నెలల క్రితమే ఈ ప్రాంతంలో భూములు కొనుగోలుకు శ్రీకారం చుట్టారు. గత నెల జూన్ మొదటి వారం నుంచి క్రయవిక్రయాలు మరింత పెరిగాయి. మెట్ట ప్రాంతంలో గతేడాది భూమి ధర గజం రూ.20 వేలు నుంచి 25 వేలు వరకు ఉండగా, ఇప్పుడు రూ.35 నుంచి రూ.40 వేలకు పెరిగింది. జరీబు (మాగాణి) గ్రామాల్లో గతేడాది గజం రూ.30 వేల నుంచి రూ.35 వేలు ఉండగా, ఇప్పుడు ఏకంగా రూ.50 వేల నుంచి రూ.60 వేలకు చేరుకుంది. గత వారం రోజుల్లో గజం రూ.52 వేల నుంచి రూ.56 వేల మధ్య రిజిస్ట్రేషన్లు జరిగాయి. తుళ్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో గత నెలలో 280 రిజిస్ట్రేషన్లు జరగా, ఈ నెలలో గడిచిన పది రోజుల్లోనే 108 రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఏప్రిల్‌లో 190, మేలో 221 రిజిస్ట్రేషన్లు జరిగినట్టు అధికార వర్గాలు తెలిపాయి.



రాజధాని గ్రామాల్లో 2015లో అప్పటి టిడిపి ప్రభుత్వం భూసమీకరణ ద్వారా రైతుల నుంచి 34,772 ఎకరాలను తీసుకుంది. భూములిచ్చిన రైతులకు అభివృద్ధి చేసిన రిటర్నబుల్ ప్లాట్లు ఇస్తామని ప్రకటించింది. మూడేళ్లలో రిటర్నబుల్ ప్లాట్లు ఇస్తామని సిఆర్‌డిఎ చట్టంలో పేర్కొంది. 2018లో ప్లాట్లు కేటాయించినా అభివృద్ధి పనులు ప్రారంభం అయ్యేలోగా రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చింది. పనులు ఎక్కడివక్కడే ఆగిపోయాయి.

ఆ తరువాత 2019 డిసెంబరు 17న అమరావతి రాజధాని స్థానంలో మూడు రాజధానులు ఏర్పాటు చేస్తున్నట్టు అప్పటి వైసిపి ప్రభుత్వం ప్రకటించింది. దీంతో, అమరావతిలో సంక్షోభం ఏర్పడింది. భూముల క్రయవిక్రయాలు మందగించాయి. తాజాగా రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో మళ్లీ అమరావతికి కొత్త కళ సంతరించుకుంటుందని భావించి పలువురు రియల్టర్లు, ధనికులు, వ్యాపారవేత్తలు రాజధానిలో భూముల కొనుగోలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి భూములిచ్చిన రైతులు తమ ప్లాట్లను విక్రయించుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. మెట్ట ప్రాంతంలో ఎకరా భూమి ఇచ్చిన రైతుకు వెయ్యి గజాలు డొమెస్టిక్ ల్యాండ్, 200 గజాలు కమర్షియల్ ల్యాండ్, ఎకరా జరీబు భూమి ఇచ్చిన రైతులకు 1200 గజాలు డొమెస్టిక్ ల్యాండ్, 250 గజాలు కమర్షియల్ ల్యాండ్ కేటాయిస్తూ ప్రభుత్వం సంబంధిత పత్రాలను రిజిస్ట్రేషన్ చేసింది. మొత్తం 54 వేల ప్లాట్లు రైతులకు రిటర్నబుల్‌గా ఇచ్చింది. ప్రస్తుతం రైతులు వీటిని విక్రయిస్తున్నారు. రాజధాని సమీపంలోని పెదకూరపాడు, సత్తెనపల్లి, క్రోసూరు, అచ్చంపేట, తాడికొండ, మంగళగిరి, పెదకాకాని తదితర మండలాల్లో కూడా గత రెండు నెలల కాలంలో పొలాలకు, స్థలాలకు 50 నుంచి వంద శాతం వరకు ధరలు పెరిగాయి. మొత్తంగా గుంటూరు జిల్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరందుకొంది.



## తెరుచుకున్న ఆల్మట్టి గేట్లు..

### 65 వేల క్యూసెక్కుల నీరు విడుదల

**టీ మీడియా,జులై 17,కర్ణాటక :**
ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో కర్ణాటకలోని ఆల్మట్టి జలాశయానికి వరద పోటెత్తుతోంది. దీంతో ప్రాజెక్టుకు 1,04,000 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. ఆల్మట్టి సామర్థ్యం 129.72 టీఎంసీలు కాగా, ప్రస్తుతం జలాశయంలో 99.24 టీఎంసీల నీరు ఉంది. పై నుంచి వరద భారీగా వస్తుండటంతో జల విద్యుత్ ఉత్పత్తి ద్వారా 40 వేల క్యూసెక్కులు, 14 గేట్లను ఎత్తి మరో 25 వేల క్యూసెక్కులు మొత్తం 65 వేల క్యూసెక్కుల నీరు వదులుతున్నారు. దీంతో దిగువన ఉన్న నారాయణపూర్ జలాశయంలోకి వరద చేరుకుంటోంది. ఇవాళ్టితో నారాయణపూర్ డ్యామ్ గరిష్ఠ స్థాయికి చేరుకోనుంది. దీంతో డ్యామ్ గేట్లు ఎత్తి దిగువన జూరాలకు నీటిని విడుదల చేయనున్నారు. మరో రెండు రోజుల్లో జూరాల కూడా నిండనుంది. ఆ తర్వాత శ్రీశైలం డ్యామ్‌కు నీటిని వదలనున్నారు. మరోవైపు తుంగభద్రలో వరద ప్రవాహం నిలకడగా కొనసాగుతోంది.

# 2025, డిసెంబర్ నాటికి పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

- మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

**టీ మీడియా,జులై 17,హైదరాబాద్ :**



రాష్ట్రంలోనీ ప్రాజెక్టుల నిర్మాణాల వేగవంతం కోసం నీటి పారుదల శాఖా రూట్ మ్యాప్ రూపొందించుకుందని రాష్ట్ర నీటి పారుదల , పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల మహబూబ్నగర్ పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు 2025 డిసెంబర్ నాటికి ఆ జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నట్లు ఆయన వెల్లడించారు.పాలమూరు రంగారెడ్డి తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్ట్ ల పురోగతి తో పాటు నిర్మించాల్సిన ప్రాజెక్టుల పై బుధవారం రోజున జలసౌద లో నీటిపారుదల అధికారులతో ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. నీటి పారుదల శాఖా కార్యదర్శి రాహుల్ బొజ్జ,అదనపు కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,నీటిపారుదల శాఖా సలహాదారు అదిత్యా దాస్, ఇ యన్ సి అనిల్ కుమార్ సంబంధిత అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా బేసిన్ పరిధిలోని పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ తో పాటు మహబూబ్నగర్ జిల్లాలోని కోయిల్ సాగర్,ఆర్ బి ఎల్ ఐ యస్,జే. ఎన్.ఎల్.ఐ .యస్,డిండి ఎల్ ఐ యస్,ఏ.యం.ఆర్ యస్ ఎల్ బి సి ,నెట్టెంపాడు, భీమా,కల్వకుర్తి ఎల్ ఐ సి లతో పాటు గోదావరి బేసిన్ పరిధిలోని చిన్న కాళేశ్వరం, నిల్వాయి ప్రాజెక్ట్,పాలెం వాగు,మత్తడి వాగు,యస్.ఆర్ యస్.పి ఫెస్2,చనాకా కోరాట,లోయర్ పెన్ గంగా, దేవాదుల ,మోదీ కుంటవాగు,యస్.వై.పి ??,జే సి ఆర్ డి ఎల్ ఐ యస్, సీతారామ ఎల్ ఐ యస్ లపై సమగ్రమైన సమీక్ష నిర్వహించినట్లు ఆయన తెలిపారు.వాటిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రాజెక్ట్ లతో పాటు గోదావరి బేసిన్ పరిధిలోని చిన్న కాళేశ్వరం, మోదీకుంట,లోయర్ పెన్ గంగా, చనాక కోరాట,శ్రీపాద ఎల్లంపల్లి,జే సి ఆర్ డి ఎల్ యస్ తదితరాలు పూర్తి చేసేందుకు ఎనిమిది వేట కోట్ల పై చిలుకు అవుతుందన్న అంచనాకు అధికారులు వచ్చారన్నారు .అయితే అదే సమయంలో 2025 డిసెంబర్ మాసాంతానికి పూర్తి చేయాలన్న నిర్దేశిత లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించుకున్న తాము నీటి పారుదల శాఖకు అదనంగా మరో 11 వేల కోట్ల బడ్జెట్ ప్రతిపాదనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఆర్థిక శాఖకు పంపాలని నిర్ణయించామన్నారు.రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ లో 28,000 కోట్లు నీటి పారుదల శాఖాకు కేటాయించగా అందులో గత ప్రభుత్వం ప్రాజెక్ట్ ల నిర్మాణాల పేరుతో చేసిన అప్పులకు కడుతున్న వడ్డీయే 18,000 కోట్లు అని మరో రెండు వేల కోట్లు జీత భత్యాలకే ఖర్చు అవుతున్నాయని మంత్రి ఉత్తమ్ తెలిపారు. అందుకే అదనపు బడ్జెట్ ను సమీకరించుకుని సకాలంలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఆరు లక్షల పై చిలుకు ఎకరాలు సేద్యంలోకి తేవాలన్న లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. అందులో భాగంగా ప్రాధాన్యత క్రమంలో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలను ఏ,బి,సి కేటగిరీలుగా విభజించామన్నారు. ఇప్పటికే పూర్తి కావొచ్చిన వాటిని ఏ కేటగిరీలో, ఆ తరువాత బి,ఆ తరువాత సి లుగా విభజించడం జరిగిందన్నారు.ఏ కేటగిరీలో 240.66 కోట్లతో 47,882 ఏకరాల ఆయకట్టును సేద్యం లోకి తీసుకొస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అదే విదంగా ఆన్ గోయింగ్ ప్రాజెక్టులుగా నిర్మితమౌతున్న ప్రాజెక్టులకు సుమారు 7,500 కోట్ల పై చిలుకు అంచనా వ్యయంతో 5,84,770 ఎకరాల ఆయకట్టు భూమిని సేద్యం లోకి తీసుక రానున్నట్లు ఆయన చెప్పారు. అదే విదంగా నిర్మల్ జిల్లా సదర మాట్ ప్రాజెక్టు ను ఈ నేల చివరి నాటికి,ఖమ్మం జిల్లాలో రాజీవ్ కెనాల్(సీతారాం ప్రాజెక్ట్ )ను ఆగస్టు 15 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## 17నుంచి తెలంగాణలో డిఎస్సీ పరీక్షలు

**టీ మీడియా,జులై 17,హైదరాబాద్:**



తెలంగాణ డిఎస్సీ పరీక్షలు షెడ్యూల్ ప్రకారం రేపటి నుంచి ప్రారంభం కానున్నా యి. విద్యార్థులు, నిరుద్యో గుల ఆందోళన నేపథ్యంలో పరీక్షల నిర్వహణపై గత కొద్ది రోజులుగా గందరగోళం నెలకొంది. టెట్ నిర్వహణ, డిఎస్సీ ప్రిపరేషన్ వ్యవధి సరిపో వడం లేదంటూ అభ్యర్థులు పరీక్షలు వాయిదా వేయాలంటూ గత కొద్ది రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పరీక్షలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని ప్రభుత్వం ఇప్పటికే తేల్చి చెప్పింది.. తెలంగాణలో ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి నిర్వహిస్తున్న డిఎస్సీ పరీక్షలు గురువారం జూలై 18 నుంచి ప్రారంభం కానున్నాయి. ఆన్లైన్‌లో పరీక్షలు జరుగనున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా 11,062 పోస్టుల,ర్తీకి 2.79 లక్షల దరఖాస్తులు అందాయి. ఆన్లైన్ పరీక్షలు గురు వారం నుంచి ప్రారంభమై ఆగస్టు 5వ తేదీ వరకు జరుగు తాయి. మంగళవారం సాయంత్రానికి 2,40,727 మంది హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకున్నారు. తెలంగాణ వ్యాప్తంగా 14 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. డిఎస్సీ పరీక్షలు రోజుకు రెండు విడతల్లో నిర్వహి స్తారు. హాల్‌టిక్కెట్లలో తప్పులు పడ్డాయంటూ పెద్ద సంఖ్యలో తెలంగాణ పాఠ శాల విద్యాశాఖ కార్యాల యానికి విద్యార్థులు వస్తుడ టంతో వాటిని సరిచేసి ఆన్‌లైన్ అందుబాటులో ఉంచనున్నట్లు అధికారులు ప్రకటించారు.

## వందపడకల ఆస్పత్రి పనులు ప్రారంభించాలి

- సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను

**టీ మీడియా,జులై 17,తిరుమలాయపాలెం:**



మండల కేంద్రంలో మంజూరైన వంద పడకల హాస్పిటల్ పనులు వెంటనే ప్రారంభించాలి. 100 పడకల హాస్పటలను కూసుమంచి తరలించే ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను డిమాండ్ తిరుమలాయపాలెం మండల కేంద్రంలో 2023 ఆగస్టు 8వ తేదీన తిరుమల పాలెం మండల కేంద్రంలో వంద పడకల హాస్పిటల్ కావాలని సిపిఎం అఖిలపక్షాల ఆధ్వర్యంలో సాగిన పోరాటంలో భాగంగా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం 100 పడకల హాస్పిటల్ గా మంజూరు చేయడం జరిగింది కానీ ఇంతవరకు ఆ యొక్క హాస్పటల్లో సరిపడా పరికరాలు గాని ప్రభుత్వ డాక్టర్లు గాని నర్సులు గాని మంజూరు కాలేదు అవి మంజూరు కావాలని అనేక పోరాటాలు నిర్వహిస్తోంది కానీ ఇప్పుడు తిరుమల పాలెం మండల కేంద్రంలో మంజూరైన వంద పడకల హాస్పిటల్ ను కూసుమంచి మండల కేంద్రానికి తరలించాలని ఆలోచనలో ప్రభుత్వం చేస్తుంది ఇది తిరుమలాయపాలెం మండల ప్రజలకు తీరని అన్యాయమని ఈ యొక్క ఆలోచనను వెంటనే విరమించుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జీవో నెంబర్ ఆర్ టి నెంబర్ 440 ప్రకారం 26 కోట్ల రూపాయలు ఆ యొక్క ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది ఇప్పటికీ పనులు ప్రారంభం కాకపోగా మంజూరైనటువంటి హాస్పిటల్ను కూసుమంచి తరలించాలని ఆలోచన చేయటం దుర్మార్గమని ఇక్కడ కాళ్లు పోస్టులు భర్తీ చేయాలని పోరాటం చేస్తుంటే ఇప్పుడు జరిగే కౌన్సిలింగ్లో తిరుమలయపాలెం మండల కేంద్రం ఆన్లైన్లోనే పెట్టుకోకుండా కాళీ పోస్టులు భర్తీ చేయకుండా జిల్లాలో ఏరే హాస్పిటల్స్ ఆన్లైన్లోకి పడుతున్నాయి తప్ప డాక్టర్ పోస్టుల కోసం ఈ ప్రభుత్వం చొరవ తీసుకోకపోవడం అన్యాయమని ఇప్పటికైనా మన నియోజకవర్గ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు జోక్యం చేసుకొని 100 పడకల హాస్పటల్గా మార్చి సౌకర్యాలు ఏర్పడే విధంగా చర్య తీసుకోవాలని చెప్పి ఆయన కోరారు ఖమ్మం జిల్లాలో అత్యంత కరువు మొదలైన తిరుమలాయపాలెం మండల కేంద్రాన్ని అభివృద్ధికి విషయంలో ఇప్పటికే ఎనకబడి ఉన్న సంగతి అందరికి తెలిసిందే అందుకోసం మండల కేంద్రంలో అభివృద్ధి కోసం మంత్రివర్యులు చొరవ తీసుకొని మండల కేంద్ర అభివృద్ధి కోసం సహకరించాలని చెప్పి ఆయన అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కొలిచేలో స్వామి మద్దినేని శ్రీనివాస్ ఇప్పల నవీన్ కుమార్ కల్వకుంట్ల ప్రసాద్ నెర్సుల ఉప్పలయ్య పాండవుల నాగేశ్వరరావు సోమపొంగు రాము, భాష పైన శ్రీను నేరుసు వెంకటేషు, పి ముత్తయ్య కే వెంకన్న పచ్చిపాల లింగస్వామి తురక ఎంకన్న కొమ్ము వీరస్వామి కొమ్ము వెంకన్న బచ్చలకు రాములు పాల్గొన్నారు

# 600 ఉద్యోగాలకు 25,000 మంది అభ్యర్థులు

**టి మీడియా, జూలై 17, ముంబయి :**



600 ఎయిర్‌పోర్ట్ లోడర్స్ పోస్టులకు దాదాపు 25,000 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న ఘటన ముంబయిలోని ఎయిరిండియాలో జరిగింది. అభ్యర్థులంతా కార్యాలయానికి చేరుకోవడంతో తొక్కిసలాట పరిస్థితులు ఏర్పడ్డాయి. వారిని నియంత్రించలేక సిబ్బంది నానా అవస్థలు పడ్డారు. కౌంటర్‌ను చేరుకునేందుకు అభ్యర్థులు పోటీపడటంతో తోపులాట పరిస్థితులు ఏర్పడ్డాయి. నీరు, ఆహారం లేకుండా గంటల తరబడి క్యూలైన్లలో వేచి చూడటంతో పలు అస్వస్థతకు గురైనట్లు అధికారులు తెలిపారు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరలయ్యాయిఎయిర్‌పోర్ట్ లోడర్‌లు విమానంలో లగేజీని లోడ్ చేయడం, బ్యాగేజ్ బెల్టులు, ర్యాంప్ ట్రాక్టర్‌లను ఆపరేట్ చేయడం చేస్తారు. ప్రతి విమానానికి కనీసం ఐదుగురు లోడర్లు అవసరం. జీతం నెలకు రూ.20,000 నుండి రూ. 25,000 వరకు ఉంటుంది. ఓవర్‌టైమ్ అలవెన్సులతో కలిపి సుమారు రూ.30,000 వరకు ఉండవచ్చు. సుమారు 400 కి.మీ దూరం నుండి ఇంటర్వ్యూ కోసం వచ్చినట్లు బుల్దానా జిల్లాకు చెందిన ఓ వ్యక్తి తెలిపారు. బిబిఎ రెండో సంవత్సరం చదువుతన్నట్లు తెలిపాడు. ఉద్యోగం వస్తే చదువు మానేస్తారా అని ప్రశ్నించారు. ఏం చేయలేమని, నిరుద్యోగం తీవ్రంగా ఉందని అన్నారు. మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు.కొన్ని రోజుల క్రితం గుజరాత్‌లోని భరూచ్ జిల్లాలో ఇదే తరహా పరిస్థితి నెలకొన్న సంగతి తెలిసిందే. ఓ ప్రైవేట్ సంస్థలో పది పోస్టుల కోసం 1800 మంది పోటీ పడ్డారు. తొక్కిసలాటతో ఆఫీసుకు వెళ్లే మార్గంలోని ర్యాంప్‌పై రెయిలింగ్ కూలిపోయింది. పలువురికి స్వల్పగాయాలయ్యాయి. దేశంలో నిరుద్యోగ పరిస్థితికి ఈ ఘటన అద్దం పడుతోందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## నిజామాబాద్ నగరంలో యువకుని దారుణ హత్య

**టీ మీడియా,జులై 17,నిజామాబాద్ :**



నిజామాబాద్ జిల్లా కేంద్రం లో యువకుడి దారుణ హత్య కలకలం రేపింది. బుధవారం తెల్లవారు జామున వినాయక్ నగర్ ప్రాంతంలోని టీ స్టాల్ వద్ద రక్తపు మడుగులో యువ కుడు మృతదేహాన్ని చూసి న స్థానికులు ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. దీంతో పోలీసులకు సమా చారం అందజేయడంతో హుటా హుటిన పోలీసులు అక్కడికి చేరుకున్నారు. మంగళవారం రాత్రే యువ కుడిని హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తు న్నారు. ఈ సందర్భంగా జిల్లా ఏసీపి సంఘటన స్థలానికి చేరుకొని హత్యకు గురైన యువకుడి మృతదేహాన్ని పరిశీలించారు. వెంటనే క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్స్ బృందాన్ని పిలిపించారు. హత్య కు గల కారణాలపై పోలీసులు విచారణ చేపడుతున్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు..

## నాగార్జున సాగర్‌లో అడగంటిన జలాలు

**టీ మీడియా,జులై 17,నాగార్జునసాగర్:**



ప్రాజెక్టు (ఎన్నెస్పీ)లో నీటిమట్టం అడుగంటింది. జలాశయంలో కనిష్ఠ నీటిమట్టం 510 అడుగులు కాగా.. తాగునీటి అవసరాలకు ప్రభుత్వం ఇప్పటికే 503 అడుగుల వరకు ఖాళీ చేసింది. దీంతో నీటి నిల్వ సైతం ఎన్నడూ లేని కనిష్ఠ స్థాయికి (120 టీఎంసీలు) చేరుకుంది. సాగర్ జలాశయం నుంచి ఏఎమ్మార్పీ ద్వారా హైదరాబాద్, నల్గొండ జిల్లాలకు తాగునీటి సరఫరా జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది నీటికరవు దృష్ట్యా నాగార్జునసాగర్‌లోని పైలాన్, హిల్‌కాలనీలకు కూడా తాగునీటిని అందజేయలేని స్థితి నెలకొంది. సాగర్ కాల్వ పరిధిలో ప్రభుత్వం గతేడాదే క్రాప్‌హాలిడే ప్రకటించింది. ఈ ఏడాది పరిస్థితి ఎలా ఉంటుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆగస్టులో ఎగువ నుంచి నీరు వస్తుందని భావిస్తున్నట్లు ఎన్నెస్పీ ఇన్‌ఛార్జి సీఈ నాగేశ్వరరావు చెప్పారు.

## తుంగభద్రకు పోటెత్తుతున్న వరద

**టీ మీడియా,జులై 17,తుంగభద్ర:**



కర్ణాటకలోని ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వానలకు తుంగభద్ర జలాశయానికి వరద నీరు పోటెత్తుతోంది. కర్ణాటక రాష్ట్రంలోని ఉత్తర కన్నడ, దక్షిణ కన్నడ జిల్లాల్లో కురుస్తున్న వానలకు వరద నీరు వచ్చి చేరుతున్నది. బుధవారం తుంగభద్ర డ్యాంలోకి 63,320క్యూసెక్కులు ఇన్ ఫ్లో ఉండగా, అవుట్ ఫ్లో 212క్యూసెక్కులు నమోదైంది. డ్యాం గరిష్ట నీటినిల్వ 105.788 సామర్థ్యానికిగానూ ప్రస్తుతం 39.718 టీఎంసీల నీటి నిల్వ ఉందని డ్యాం సెక్షన్ అధికారి రాఘవేంద్ర తెలిపారు.

## మార్కెట్ చైర్మన్‌ను సన్మానం చేసిన డాక్టర్ జిల్లెల ఆదిత్యరెడ్డి

**టీ మీడియా, జులై 17, వనపర్తి బ్యూరో :**



వనపర్తి నూతన మార్కెట్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన శ్రీనివాస్ గౌడ్ కి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి. ఈ కార్యక్ర మంలో కదిరే రాములు ,నందిమల యాదయ్య, నారాయణ, పెంటన్న యాదవ్, ఎద్దుల రాజవర్ధన్ రెడ్డి, దివాకర్, రోహిత్, దేవన్న యాదవ్,చీర్ల జనార్దన్,వెంకట్రాములు యాదవ్, సత్యారెడ్డి, బాబా, అబ్దుల్లా, జానంపేట నాగరాజు, జానకి రాములు,ప్రవీణ్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి,దాసరాజుల భాస్కర్, పెద్ద కోటయ్య,ఇర్షాద్,రామేశ్వర్ రెడ్డి,సురేష్ గౌడ్,సహదేవుడు, కృపాకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, గడ్డం వినోద్, గట్టురాజు, మిద్దె శ్రీకాంత్,చరణ్,రవి,మహేష్, వెంకటేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం డిపో నూతన డి.ఎం గా పి.దినేష్ కుమార్ బాధ్యతల స్వీకారం

- పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికిన ఎస్ డబ్ల్యూ ఎఫ్ ప్రతినిధులు

**టీ మీడియా,జులై 17,ఖమ్మం సిటీ బ్యూరో :**



ఆర్టీసీ ఖమ్మం డిపో నూతన మేనేజర్ (డి.ఎం)గా పి.దినేష్ కుమార్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఆర్టీసీ నిజామాబాద్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) గా బాధ్యతలు నిర్వర్తిస్తూ డిపో మేనేజర్ గా పదోన్నతి పొంది బుధవారం మధ్యాహ్నం ఖమ్మం డిపో మేనేజర్ ఛాంబర్ లో నూతన డిపో మేనేజర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పి.దినేష్ కుమార్ ను ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) ప్రతినిధులుమర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. తొలి ఏకాదశి పండుగ పర్వదినాన డిపో మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించటం సంతోషదాయకమని వారి పదోన్నతి ఉద్యోగ ప్రస్థానం విజయవంతం కావాలని “ఆల్ ద బెస్ట్ సార్” అంటూ ఎస్ డబ్ల్యూ ఎఫ్ ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు.తనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపిన అందరికీ నూతన డిపో మేనేజర్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి,ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు,ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య,సీనియర్ నాయకులు మిర్యాల వెంకటేశ్వర్లు,గడ్డం అయోధ్య,అనంతారం ఏసోబు,వికే రావు,గడ్డం వెంకయ్య ఆర్టీసీ ఉద్యోగుల పొదుపు మరియు పరపతి సహకార సంఘం (సిసిఎస్) ప్రతినిధి గుండు మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలు కత్తులతో హల్ చల్

**టీ మీడియా, జులై 17, వేంసూరు :**





మండల పరిధిలో గల మర్లపాడు కూడలిలో మంగళవారం సాయంత్రం ఈ ఘటన జరిగింది ఎప్పుడు ప్రశాంతంగా ఉండే ఈ కూడలిలో ఒక్కసారిగా మారణాయుదాలతో వ్యక్తి సంచరిస్తుంటే జనం భయందోళ్లనలకు గురైయ్యారు మండల పరిధిలో గల బీమవరం గ్రామానికి చెందిన రవి అనే వ్యక్తి కత్తితో అదే గ్రామానికి చెందిన సురేష్ పై దాడి చేసి గాయపరిచాడు ఘటన లో సురేష్ కి ఎడమ భుజ భాగం లో తీవ్ర గాయం అయింది పోలీస్ లు ఘటన జరిగిన ప్రాంతానికి వెంటనే చేరుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు తీవ్రంగా గాయపడిని సురేష్ ని సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు ఈ ఘటన జరిగిన ప్రదేశంలో రెండు మారణాయుదలను పోలీసులు స్వాదినాపరుచుకొని కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## ఐయన్‌టీయుసీ జిల్లా కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం

- కొండా పద్మ, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలగా నియామకం
- జిల్లా ఆర్గనైజషన్ సెక్రటరీగా వీసరి అంజయ్యగా నియామకం

**టీ మీడియా,జులై 17,ఖమ్మం :**





స్థానిక సంజీవ్ రెడ్డి భవన్‌లో ఐ యన్ టీ యు సీ జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తలు సమావేశం జరిగింది. కొత్త సీత రాములు మాట్లాడుతూ ఐ యన్ టీ యు సీ ని నమ్ముకొని ఉన్న ప్రతి కార్యకర్తలకు జిల్లా కమిటీ అండగా ఉంటుంది. యూనియన్ లో సమూచిత స్థానం కల్పిస్తుంది. వారం రోజులో కమిటీ ని ఏర్పాటు చేసి, మండల కమిటీ లు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పమ్మి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఐ యన్ టీ యు సీ కార్యకర్తలు ఎవ్వరు గొడవలకు పోవద్దని, సీతారాములు ఏర్పాటు చేసిన కమిటీ నే అమలు అవుతుందన్నారు. తరువాత మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కొండా పద్మ కు నియామాక పత్రం అందజేశారు. అలాగే జిల్లా ఆర్గనైజషన్ సెక్రటరీ (సోషల్ మీడియా ) గా వీసరి అంజయ్య కు నియామక పత్రంఅందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు యమ్. డి. వై. పాషా, నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు, గజ్జి సూర్య నారాయణ, అంగన్వాడీ జిల్లా అధ్యక్షులు పద్మ, భవాని వివిధ మండల అధ్యక్షులు, కార్యదర్సులు, పోతగాని రమణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వృత్తికి వన్నె తెచ్చిన ఉన్నతోద్యోగి శ్రీనివాసులు

- సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్

**టీ మీడియా, జులై 17, వనపర్తి బ్యూరో :**



ప్రభుత్వ ఉద్యోగిగా తన వృత్తికి వన్నె తెచ్చిన ఉన్నతాధికారి చీర్ల శ్రీనివాసులు అని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు.జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ గా పనిచేసి ఇటీవల రిటైర్ అయిన వనపర్తి వాస్తవ్యులు శ్రీనివాసులును సాహితీ కళా వేదిక సభ్యులు ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ అతి సామాన్య కుటుంబంలో పుట్టి రెవెన్యూ శాఖలో ఉద్యోగాన్ని సాధించి అంచెలంచెలుగా ఉన్నత ఉద్యోగ బాధ్యతలు చేపట్టి ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొందిన ఉన్నతాధికారి శ్రీనివాసులు అని కొనియాడారు.తహశీల్దార్ గా,ఆర్డీవోగా,జిల్లా అదనపు కలెక్టర్ గా ప్రజలకు ఆయన అందించిన సేవలు అమూల్యమైనవిగా వివరించారు.అంకిత భావంతో పనిచేసిన అధికారులు ఎప్పటికీ గుర్తుంటారని శంకర్ గౌడ్ చెప్పారు. సాహితీ కళా వేదిక సభ్యులు ఆయనను శాలువా పూలమాల జ్ఞాపికలతో సత్కరించారు. ఈనాటి కార్యక్రమంలో సాహితీవేత్తలు జనజ్వాల, బైరోజు చంద్ర శేఖర్, సత్తార్,బండారు శ్రీనివాస్,పోచ రవీందర్ రెడ్డి, డా.శ్యాం సుందర్,గంధం నాగరాజు,రామిరెడ్డి, రవికుమార్ యాదవ్, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## క్వారీ గుంతలో ఈతకు వెళ్లి ముగ్గురు మృతి

**టీ మీడియా,జులై 17,సూర్యాపేట :**



సూర్యాపేట జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ఈత సరదా ముగ్గురు ప్రాణాలను బలి తీసుకుంది. క్వారీ గుంతలోఈతకు వెళ్లి ముగ్గురు మృతి చెందారు. సూర్యాపేట జిల్లా ఆత్మకూరు (ఎస్) మండల పరిధిలోని బొప్పారం గ్రామంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. మృతులు శావల్య రాజు (45) అతడి కూతురు శ్రావల్య ఉష (12),శ్రీపాల్ రెడ్డి (40 )గా గుర్తించారు. మృతులు హైదరాబాద్ నుంచి బంధువుల ఇంటికి వచ్చి స్థానిక క్రషర్ గుంతల్లో ఈతకు వెళ్లినట్లు సమాచారం.చుట్టుపు చూపుగా వచ్చి ఒకేసారి ముగ్గురు మృత్యువాత పడటంతో బొప్పారంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. సంఘటన సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఉగ్రరూపం దాల్చిన బొగత జలపాతం

- ఎగిసిపడుతున్న జలధారలు
- కనువిందు చేస్తున్న జలపాతం అందాలు

**టీ మీడియా,జులై 17, వాజేడు:**



గత రెండు రోజులుగా ములుగు జిల్లా వాజేడు మండలంలో కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. మండల పరిధిలోని చీకుపల్లి బొగత జలపాతంలోకి అత్యధికంగా వరదనీరు చేరడంతో బొగత జలపాతం ఉగ్రరూపం దాల్చి ఉప్పొంగి ప్రవహిస్తుంది. జలధారలు ఎగిసిపడుతూ తుంపర్లను వెదజల్లుతుంది. కనువిందు చేస్తున్న బొగత జలపాతం అందాలకు పర్యాటకులు ఫిదా అవుతున్నారు.బొగత జలపాతం అందాలను చూసేందుకు ఆంధ్ర, ఛత్తీస్ ఘడ్, తెలంగాణ రాష్ట్రాల నలుమూలల నుండి పర్యాటకులు తరలి వస్తున్నారు. బొగత అందాలను తిలకిస్తూ ఆహ్లాదాన్ని పొందుతున్నారు. దీంతో బొగత జలపాతం ప్రాంగణం జనసంద్రంగా మారింది. బొగత జలపాతాన్ని సందర్శించే పర్యాటకులు పిల్లాపాపలతో కుటుంబ సమేతంగా జలపాతం ప్రదేశానికి చేరుకొని అందాలను వీక్షిస్తూ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు నిండుగా ప్రవహిస్తున్నాయి. దీంతో గోదావరిలోకి వరద నీరు చేరి క్రమేపి పెరుగుతుంది.

## గురు కులాలు ఏర్పాటుకు దయాకర్ రెడ్డి స్థలాల పరిశీలన

**టీ మీడియా,జులై 17,ఖమ్మం రూరల్ :**



పాలేరు నియోజక వర్గ పరిపాలన సౌలభ్యం కోసం.... నాణ్యమైన విద్యను అతి తక్కువ ఖర్చు కే అందించేందుకు.... కులమత బేధాలు లేకుండా గురుకులాలు అన్ని ఒకే చోట ఉండేలా చొరవ చూపుతున్నారు పాలేరు నియోజకవర్గ ఎంఎల్ఏ, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.... ఇందులో భాగంగా మంత్రి సూచనల మేరకు క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పలు ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలను బుధవారం పరిశీలించారు. ఏసీపీ కార్యాలయం , రెవెన్యూ, రిజిస్ట్రేషన్ తదితర నియోజక వర్గ కార్యాలయాలు అన్ని ఒకే చోట ఉంటే పరిపాలన సౌలభ్యంతో పాటు ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుందనే సదుద్దేశంతో ఖమ్మం రూరల్ మండలం తరుణి హాట్ ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. అతి తక్కువ ఖర్చులో కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను అందించేందుకు ముందుకు వచ్చిన స్వామి నారాయణ స్కూల్ యాజమాన్యానికి స్థలాన్ని ఇచ్చేందుకు శ్రీ సిటీ దగ్గర్లోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఇందుకోసం తిరుమలాయపాలెం మండలంలోని మరో స్థలాన్ని కూడా పరిశీలించనున్నారు. అదేవిధంగా పొన్నెకల్ లో ఇంటిగ్రేటెడ్ గురులాల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. తద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు అన్ని ఒకే చోట ఉండి కులమత బేధాలు అనేవి లేకుండా ఉంటాయనేది ప్రభుత్వ సదాభిప్రాయం. వీలైనంత త్వరగా మంత్రి పొంగులేటి చొరవతో వీటిని ఫైనల్ చేసి పాలేరు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ , శాఖమూరి రమేష్ , జొన్నల గడ్డ రవి, కొప్పుల చంద్ర శేఖర్, కొడాలి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

